క్లుప్తంగా

హోలిక్రాస్‌లో నూతన సంవత్సర వేడుకలు



హోలిక్రాస్ పిల్లలతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం రాజన్నదొర

మక్కువ: మండలంలోని డబ్బూరివలస గ్రామంలోని హోలీ క్రాస్ సంస్థలో విద్యనభ్యసిస్తున్న దివ్యాంగులు, గిరి శిఖర గ్రామాలకు చెందిన గిరిజన విద్యార్థులతో కలిసి మంగళవారం డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మావుడి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మావుడి రంగునాయుడు, హోలీ క్రాస్ సంస్థ సిస్టర్స్ పాల్గొన్నారు.

రేషన్ సరుకులు సకాలంలో ఇవ్వాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ ఎన్వీ రమణ

సీతానగరం: మండలంలోని రేషన్ వినియోగదారులకు నిర్దేశించిన గడువులోగా డీలర్లు నిత్యావసర సరుకులు ఇంటింటికీ వాహనం ద్వారా పంపిణీ చేయాలని తహసీల్దార్ ఎన్వీ రమణ కోరారు. మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన బూర్జకాలనీలో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ సరుకులు సక్రమంగా తూకం వేసి నిర్దేశించిన గడవులోగా వినియోగదారులకు ఇంటింటికీ పంపిణీ చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం రైస్ కార్డులున్న వారందరికీ రాయితీపై కందిపప్పు, పంచదార, ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు బియ్యం సక్రమంగా అందించాలని సూచించారు. తూకంలో ఎటువంటి తేడాలున్నా శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో వీఆర్వో జె.దామోదరనాయుడు, వలంటీర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ



లక్ష్మణరావు కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

సీతానగరం: మండలంలోని జోగింపేట వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బి.లక్ష్మణరావు కుటుంబాన్ని ఎమ్మెల్యే అలజంగి జోగారావు మంగళవారం పరామర్శించారు. లక్ష్మణరావు తల్లి ఇటీవల కాలం చేసినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే జోగారావు లక్ష్మణరావు ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయనతో పాటు జెడ్పీటీసీ సభ్యుడు ఎం.బాబ్జీ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బి.చిట్టిరాజు, పార్టీ సీనియర్ నాయకులు బొన్నాడ తిరుపతిరావు, పోల ఈశ్వరనారాయణ పాల్గొన్నారు.

అంటిపేట ఎస్సీకాలనీలో సీసీరోడ్డు పనులు



అంటిపేటలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులు

సీతానగరం: జీజీఎంపీ నిధులతో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని మండల ఇంజినీరింగ్ అధికారి జి.చంద్రమౌళి కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన అంటిపేట ఎస్సీకాలనీలో రూ.10 లక్షలతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని జగనన్న ప్రభుత్వం సూచనల మేరకు అభివృద్ధి పనులు చేపట్టడానికి సచివాలయానికి మొదటి విడతగా రూ 20 లక్షలు, రెండో విడతలో మరో రూ.20 లక్షలు నిధులు మంజూరు చేయడం వల్ల పనులు చురుగ్గా జరుగుతున్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కృష్ణంనాయుడు, అంటిపేట సర్పంచ్ జి.తిరుపతిరావు, ఎంపీటీసీ ఎస్.నిర్మల మాట్లాడుతూ ఇప్పటికే ఎస్సీకాలనీలో ఇంటింటి కుళాయిలు, సీసీ కాలువల పనులు పూర్తి కావచ్చాయని చెప్పారు. తాజాగా సీసీ రోడ్డు పనులు జరుగుతున్నాయని తెలియజేశారు. పనులు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని నిర్వాహకులను కోరారు.

సీఎం జగన్‌తోనే సుపరిపాలన

- డిప్యూటీ సీఎం రాజన్న దొర



లబ్ధిదారునికి బుక్‌లెట్ అందజేస్తున్న ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర

మక్కువ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజలకు సుపరిపాలన అందుతుందని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. మండలంలోని తూరుమామిడి, మక్కువ పంచాయతీ పరిధిలోని శాంతిస్వరం, డబ్బూరివలస గ్రామాలలో ఆయన మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. సీఎం సందేశంతో కూడిన బుక్‌లెట్ అందించారు.

ఆయా గ్రామాలలో పర్యటించిన డిప్యూటీ సీఎం రాజన్నదొరకు మహిళలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాలు పథకాలన్నీ అమలు చేశారన్నారు. జనవరి నెల నుంచి రూ.3వేలు పింఛన్ సొమ్ము, పింఛన్ దారులకు అందించనున్నామన్నారు. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత పథకాల ద్వారా అక్కచెల్లెమ్మలకు లబ్ధి చేకూర్చనున్నట్లు డిప్యూటీ సీఎం రాజన్నదొర తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మావుడి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగు నాయుడు, సర్పంచ్ రెడ్డి కృష్ణంనాయుడు, తహసీల్దార్ ఎ.సూర్యనారాయణ, ఈఓపీఆర్‌డీ దేవకుమార్, ఐసీడీఎస్ సీడీపీఓ అనంతలక్ష్మి, పార్టీ మండల నాయకులు పూడి దాలినాయుడు, పెంట సంజీవునాయుడు తదితరులు పాల్గొన్నారు

మంచి చేస్తున్న సీఎం జగన్‌ను మరోసారి దీవించండి



పాచిపెంట: జగనన్న ఆరోగ్య సురక్ష బ్యాగులు అందజేస్తున్న ఎంపీపీ, ప్రజా ప్రతినిధులు, వైద్యాధికారులు

- ఎంపీపీ బద్నాన ప్రమీల

పాచిపెంట: సంక్షేమ పథకాల ద్వారా ఓ వైపు, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమాల ద్వారా మరోవైపు ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా మరోసారి దీవించాలని ఎంపీపీ బద్నాన ప్రమీల ఆకాంక్షించారు. మండలంలోని పణుకువలస గ్రామంలో స్థానిక సర్పంచ్ చెల్లూరి సీతారాం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరికీ నాణ్యమైన వైద్యాన్ని అందించి, ఆరోగ్య సమస్యలను దూరం చేయాలనే ప్రధాన ఉద్దేశంతోనే ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తాడంగి సింహాచలం, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డోల బాబ్జి, జేసీఎస్ కన్వీనర్ తట్టికాయల గౌరీశ్వరరావు, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ అప్పారావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ శివకుమార్, ఎంపీడీఓ లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సాలూరు: కళ్లద్దాలు అందజేస్తున్న వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు సువ్వాడ భరత్‌శ్రీనువాస్ తదితరులు

ప్రజారోగ్యానికి పెద్దపీట

సాలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాలనలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేసారని వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్ వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు సువ్వాడ భరత్‌శ్రీనువాస్ అన్నారు. మండలంలో జీగిరాం సచివాలయ పరిధిలో మంగళవారం ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి వస్తున్న రోగులు వారికి అందిస్తున్న చికిత్స, ఏర్పాట్లు తదితర అంశాలపై ఆరా తీశారు. పలువురికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పార్వతి, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పుబ్బాడలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

సీతంపేట: మండలంలోని పుబ్బాడ గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు జి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు గ్రామంలో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ప్రచారం చేశారు. జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితే సంక్షేమం, అభివృద్ధి రెట్టింపవుతుందని ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు.



సంక్షేమ పథకాల డిస్‌ప్లేప బోర్డు వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు

అందరి సహకారంతోనే బాల్య వివాహాల నిర్మూలన



మాట్లాడుతున్న ఆర్డీఓ ఎం.లావణ్య

కురుపాం: అందరి సహాయ సహకారాలతోనే బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమవుతుందని పాలకొండ ఆర్డీఓ ఎం.లావణ్య అన్నారు. కురుపాం తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం, మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో బాల్య వివాహాల నిర్మూలనపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. బాల్య వివాహాలు వలన కలిగే అనార్థాలను వివరించాలని, ఎక్కడైనా చట్టవిరుద్ధంగా బాల్య వివాహాలు జరిగినట్లు తెలిస్తే తహసీల్దార్లు బైండోవర్ లెటర్ తీసుకోవాలని, విద్యాశాఖ, ఐసీడీఎస్ కలిసికట్టుగా పనిచేసి డ్రాప్ ఔట్ పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్‌కు బాల్య వివాహాలపై ఎప్పటికప్పుడు నివేదిక అందించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి ఎం.ఎస్.రాణి మాట్లాడుతూ ప్రభుత్వం బాల్య వివాహాల నివారణకు జీఓ ఎంఎస్-31 తీసుకొచ్చిందని, ఈ జీఓను పగడ్బందీగా అమలుకు తహసీల్దార్, ఎంపీడీఓ, సీడీపీఓ, ఎస్ఐ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

గరుగుబిల్లి: మామిడి, జీడిమామిడి తోటల్లో సరైన యాజమాన్య పద్ధతులను నిర్వహిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయాధికారి ఆర్.విజయభారతి అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మామిడి, జీడి తోటల్లో పొగమంచు కారణంగా పూత రాలిపోవడం, పూత మాడిపోవడం జరుగుతుందన్నారు. దీని నివారణ కోసం 5గ్రాముల జింకు సల్ఫేట్, 2గ్రాముల ఫెర్రస్ సల్ఫేట్, 2గ్రాముల బోరాక్స్, 2గ్రాముల కాపర్ సల్ఫేట్, 2గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలన్నారు. అలాగే పూత, పిందెదశలో చెట్టుకు ఆశించే రసం పీల్చే పురుగుల నివారణకు, రాతిమంగుకాయ పురుగు నివారణకు 0.5 ఎంఎల్ పాస్ఫామిడాన్ మందుగాని, 3గ్రాముల కార్బరిల్ మందుగాని లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. పువ్వు విచ్చుకొనే దశలో 2 ఎంఎల్ క్వినాల్‌ఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీచేస్తే తెగులు, పురుగుల బారినుంచి అధిగమించి అధిక దిగుబడులను పొందవచ్చునన్నారు.

గ్రామసభలలో అభివృద్ధి ప్రణాళికలు

గరుగుబిల్లి: గ్రామానికి ఉపయోగకరమైన అభివృద్ధి పనులపై గ్రామసభలలోనే ప్రణాళికలను తయారుచేయడం జరుగుతుందని ఉల్లిభద్ర గ్రామసర్పంచ్ ఎస్.దివ్యలక్ష్మి అన్నారు. మండలంలోని ఉల్లిభద్ర గ్రామంలో పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు ఉపయోగపడే పనులను ప్రజల ఆమోదంతో గ్రామసభలో పనులను గుర్తించడం జరుగుతుందన్నారు. అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండలంలోని నాగూరులో సర్పంచ్ కె.శిరీష అధ్యక్షతన గ్రామసభను నిర్వహించి అభివృద్ధి పనులపై ప్రణాళికలు తయారుచేశారు.

రాముని మార్గం అనుసరణీయం

పాలకొండ రూరల్: శ్రీరాముడు చూపిన మార్గం అనుసరణీయమని విశ్వహిందూ పరిషత్ పాలకొండ ప్రఖండ మన్మథరావు అన్నారు. మండలంలోని ఎం.సింగుపురం గ్రామంలో మంగళవారం ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు తిరువీధి చేపట్టారు. సర్పంచ్ రణస్థలం రమాదేవి నేతృత్వంలో మహిళలు పూర్ణ కలశాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆబోతుల తవిటినాయుడు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రణస్థలం రాంబాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అయోధ్యరామ అక్షింతల పంపిణీ

గరుగుబిల్లి: మండలంలోని దళాయివలసలో మంగళవారం సాయంత్రం శ్రీరామ భజన సేవా మండలి సభ్యులు అయోధ్య రాముని అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. శ్రీరాముడి నామస్మరణ చేస్తూ అక్షింతలను ఊరేగింపుగా తీసుకువెళ్లి ఇంటింటికీ అందజేశారు. వాటిని ఇంట్లో తయారు చేసిన అక్షింతలతో కలుపుకొని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు గులిపల్లి చినతిరుపతి, భాస్కరరావు, రేగయ్య, బుచ్చయ్య, నారాయణరావు, భరత్ నాయుడు తదితరులున్నారు.

5 నుంచి రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష

గుమ్మలక్ష్మీపురం: ఈనెల 5 నుంచి మండలంలోని 24 గ్రామ సచివాలయాల పరిధిలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎస్.సాల్మన్‌రాజు తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ.. మొదటి విడతలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో రెండో విడత ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశించిందని, వారంలో ఒక గ్రామ సచివాలయం పరిధిలో ఒక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించనున్నామన్నారు. ఈనెల 5న గుమ్మలక్ష్మీపురంలో, 12న వనకాబడిలో, 19న చాపరాయి బిన్నిడిలో, 27న మండలో, ఫిబ్రవరి 6న చినగీసాడలో, 13న కొండవాడలో, 20న రాయగడ జమ్ములో, 27న కేదారిపురంలో, మార్చి 5న బాలేసులో, 12న నెల్లికిక్కువలో, 19న కుక్కిడిలో, 26న జర్నలో, ఏప్రిల్ 2న పి.ఆమిటిలో,



సీతంపేట: ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ ఆదినారాయణ, తదితరులు

10న లుంబేసులో, 17న ఎల్విన్‌పేట-1లో, 24న దుమ్ముంగిలో, 31న రెల్లలో, జూన్ 4న ఎల్విన్‌పేట-2లో ఈ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు.

కొత్తగా 84 పింఛన్లు మంజూరు

గుమ్మలక్ష్మీపురం మండలంకు కొత్తగా 84 పింఛన్లు మంజూరయ్యాయని ఎంపీడీఓ ఎస్.సాల్మన్‌రాజు తెలిపారు. ఇప్పటికే ఉన్న 6,779 మంది పింఛన్‌దారులతో పాటు కొత్తగా మంజూరైన 84 మందికి ఒక్కొక్కరికీ ఈనెల 6 నుంచి రూ.3 వేలు చొప్పున నగదు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

ఆరోగ్య సురక్ష-2 ప్రారంభం

సీతంపేట: మండలంలోని టిటుకుపాయి గ్రామంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ బి.ఆదినారాయణ ప్రారంభించారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వ్యయ పరిమితిని రూ.5 నుంచి రూ.25 లక్షలకు పెంపు విషయమై వివరించారు. అలాగే కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.గీతాంజలి, ఈఓపీఆర్డీ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి

- కేంద్ర గిరిజన సంక్షేమ సాధికార మంత్రిత్వశాఖ డిప్యూటీ మేనేజర్ సుమన సాహూ
- యు.గదబవలసలో పర్యటించిన కేంద్ర, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారులు



యు.గదబవలసలో మాట్లాడుతున్న కేంద్ర గిరిజన సాధికార మంత్రిత్వశాఖ డిప్యూటీ మేనేజర్ సుమన సాహూ

తెర్లాం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషితో గిరిజన గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి కనిపిస్తోందని కేంద్ర గిరిజన సంక్షేమ సాధికార మంత్రిత్వ శాఖ డిప్యూటీ మేనేజర్ సుమన సాహూ అన్నారు. మండలంలోని ఉద్దవోలు పంచాయతీ పరిధిలోని యు.గదబవలస గిరిజన గ్రామాన్ని పీఎం జన్‌మన్ (ప్రధానమంత్రి జన్‌జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్) కార్యక్రమంలో భాగంగా మంగళవారం కేంద్ర, రాష్ట్ర గిరిజన సంక్షేమ సాధికార శాఖ అధికారులు సందర్శించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనపై ఆరా తీశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులంతా తమకు తాగునీరు, విద్యుత్, రహదారి సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సాహూ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులందరికీ పక్కా ఇళ్లు, ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయి, గ్రామాల మధ్య అంతర రోడ్ల నిర్మాణం, ప్రతి ఇంటికీ విద్యుత్, అందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తున్నాయన్నారు. గిరిజన విద్యార్థులకు నైపుణ్య వికాసం, అందరికీ ఆరోగ్యం, పౌష్టికాహారం, జీవనోపాధులు మెరుగుపరచడం, ప్రచార సాధనాల సౌకర్యాలను మెరుగుపరచడం వంటి వాటిపై దృష్టిసారించినట్టు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం రూ.24వేల కోట్ల నిధులు విడుదల చేయనుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ సాధికార శాఖ అధికారిణి రమాదేవి, జిల్లా గిరిజన సంక్షేమ సాధికార అధికారి చంద్రశేఖరరావు, బొబ్బిలి ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పీఎంకే రెడ్డి, గృహ నిర్మాణ శాఖ డీఈ పి.అప్పయ్య, ఏఈలు శ్రీనివాసరావు, ఆనందకుమార్, పీఆర్ ఏఈ రాజశేఖర్, ఉద్దవోలు సర్పంచ్ ఎచ్చెర్ల సునీత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతు కుటుంబాన్ని ఆదుకుంటాం



రైతు కుంటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురంటౌన్: మండలంలోని పెదబొండపల్లిలో అగ్నికి ఆహుతైన వరి చేను కుప్పలను నష్టపోయిన బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున అదుకుంటామని ఎమ్మెల్యే జోగారావు హామీ ఇచ్చారు. పెదబొండపల్లి గ్రామానికి చెందిన రొంపిల్లి దాలినాయుడుకు చెందిన ఐదెకరాల విస్తీర్ణంలో వేసిన వరిచేను (రూ.5లక్షల విలువ) పంట కుప్పలు ఆహుతయ్యాయి. గత డిసెంబర్ 31వ తేదీన రాత్రి 11 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో కుప్పలు కాలిపోయాయి. ఈ ప్రమాద ఘటనను తెలుసుకున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వ్యవసాయాధికారులతో మాట్లాడి నష్టపోయిన పంటనష్టం అంచనా వేసి ప్రభుత్వానికి అత్యవసరంగా నివేదించాలని తదుపరి బాధిత కుటుంబానికి ఈనెల 10వ తేదీ లోగానే ప్రభుత్వ సహాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా తనవంతుగా కొంత మొత్తంలో ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, సర్పంచ్, ఎంపీటీసీ, పార్టీ కార్యకర్తలు, స్థానిక పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

జోగింపేటలో జేఏఎస్-2

సీతానగరం: మండలంలోని జోగింపేటలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు మంగళవారం తనిఖీ చేశారు. శిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్ల వద్ద రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. స్పెషలిస్టు వైద్యుల కౌంటర్ల వద్ద రోగులకు నిర్వహిస్తున్న ఆరోగ్య తనిఖీలను చూసి వారి అనారోగ్య సమస్యలను తెలుసుకున్నారు. రోగులు చెప్పే ఆరోగ్య సమస్యలను పూర్తిస్థాయిలో తెలుసుకుని తగు చికిత్స అందజేయాలని స్పష్టం చేశారు. ల్యాబ్ కౌంటర్ వద్ద రక్త పరీక్షలను, నివేదికలను పరిశీలించి హెచ్చుతగ్గులు ఉన్న వారిని పర్యవేక్షించాలని చెప్పారు. వారానికి మించి దగ్గు ఉన్న వారికి క్షయ నిర్ధారణ పరీక్షలు కచ్చితంగా చేయాలన్నారు. డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు తనిఖీలను పరిశీలించి కాటరాక్ట్ సర్జరీలకు గుర్తించిన వారికి సరైన దిశా నిర్దేశం చేయాలని కళ్లజోళ్లు అవసరమైన వారి వివరాలు, సంబంధిత వైద్య సిబ్బంది పరిశీలనలో ఉండాలని స్పష్టం చేశారు. దీర్ఘకాలిక రోగాలు, వాటి ఆరోగ్య సూచనలు లక్షణాలకు సంబంధించిన చిత్రాలతో కూడిన ఫ్లిప్‌చార్ట్‌ను అక్కడి ప్రజలకు సీహెచ్ఓ వివరించే విధానాన్ని పరిశీలించారు. ఫార్మసీ వద్ద మందులను అత్యవసర మందులను పరిశీలించారు. మందులు వినియోగించే విధానాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. జేఏఎస్2లో అందజేసిన వైద్యసేవలను ఆన్‌లైన్ చేయాలని చెప్పారు. అక్కడ ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్‌ను పరిశీలించి ఆవశ్యకతను గర్భిణులకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా హెల్త్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్‌మోహన్ రావు ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, వైద్యాధికారి పి.పావని, సర్పంచ్ కె.సింహాచలం, స్పెషలిస్టు వైద్యులు డాక్టర్ సంధ్య, డాక్టర్ పవన్‌కుమార్, పంచాయతీ సెక్రటరీ పైడిరాజు, సీహెచ్ఓ ఎస్వీ రమణ, స్థానిక పెద్దలు, వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది, 104 సిబ్బంది, ఆశ కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ డాక్టర్ బి.జగన్నాథ రావు

కొత్త పింఛన్ల పంపిణీ విజయవంతం చేయండి

బలిజిపేట: ఈ నెల 4వ తేదీన కొత్త పింఛన్లు, పెరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ విజయలక్ష్మి కోరారు. ఈ మేరకు బలిజిపేట ఎంపీడీఓ కార్యాలయంలో కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో మంగళవారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈనెల 4వ తేదీన బలిజిపేట ఉన్నత పాఠశాల ఆవరణలో కొత్తగా పింఛన్లు మంజూరైన వారికి ఎమ్మెల్యే జోగారావు చేతులమీదుగా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పింఛన్లు మంజూరైన వారికి ఈ విషయం తెలియపరిచి వారిని తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా పాత పింఛనుదారులకు అదనంగా పెరిగిన పింఛన్లను అదేరోజునుంచి పంపిణీ చేయనున్నందున వారికి ఈవిషయం తెలియపరిచి తీసుకురావాలని చెప్పారు. దీంతోపాటు 5వ తేదీన వంతరాంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని దానికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఓ భానుమూర్తి, అధికారులు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ విజయలక్ష్మి

మేట్లు బాధ్యతగా వ్యవహరించాలి

గరుగుబిల్లి: ఉపాధిహామీ పథకంలో మేట్లు బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీడీఓ జి.పైడితల్లి అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధి సిబ్బంది, మేట్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఉపాధిహామీ పథకం పనులలో పాల్గొనే వేతనదారులకు రోజుకు రూ.272లు వేతనం వచ్చేలా పనులు చేపట్టాలన్నారు.